
ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

శ్రీసాయి సుదర్శనగీత

# లయ పటలం

# సప్తదశ అధ్యాయము - శ్రద్ధాత్రయ విభాగ యోగము



(1) (04-12; తొంబైఏడవ రోజు)

| | |
|---|---|
| 1. | గనసుమి ఓం - గణఓం గణగణ ఓం -గగన ఓం గణశ్రీ ఓం - జగన ఓం కను కను గణ ఓం — గగన ఓం ఖగన ఓం - క్షమశ్రీ ఓం ఘనశ్రీ ఓం - నమశ్రీ ఓం.....! |
| 2. | ఓం నమ ఓం - గణ ఓం వినుమా మనసా సకలం ఓం ఓంకారము కను ఓం కన ఓం కనుసన్నలలో కనలేవా ఓం.! |

## (2) (05-12; తొంబైఎనిమిదవ రోజు)

| | |
|---|---|
| 3. | తండ్రి హృదయముచే తల్లడిల్లితిగాని శాసించ నాకు చేతగాదే! పంచభూతములను సృష్టించి నాడను<br>సర్వ జగతులను సృజించినాడను సృష్టిన్ శాసించ స్రష్ట నయ్యాను....! |
| 4. | మంచి మాటలచే నిను మది మార్చగల ననుచు మన్నించి చెప్పితి నింత వరకు<br>శ్రద్ధ జూపగ లేవు — సబూరి నీకు లేదు శుద్ధదండగ కద నా ఆనతి నీ విక వినవేని....! |
| 5. | ప్రేమను పెంచుము నీలో ప్రేమించుము జగతి ప్రేమించు జగతిలోని ప్రతి జీవులను<br>ప్రేమను పంచుము — ప్రేమ నర్థించుము ప్రేమన్ సర్వ జీవులన్ కనుము....! |
| 6. | ప్రేమన్ కనుగొన లేని ప్రియ శిష్యా! కాదె హీనము కంటె నీ జీవితము దోమగా తోచున్....! |
| 7. | ప్రేమలో పుట్టుము — ప్రేమలో పెరుగుము ప్రేమించు ప్రియ సఖుల — ప్రేమించు బాంధవుల<br>ప్రేమించు పెద్దల — ప్రేమించు జీవుల ప్రేమకై పుట్టు — ప్రేమకై చచ్చు ప్రేమకై నీ పంచ ప్రాణములన్....! |
| 8. | నిను నీవు ప్రేమించు — నను నీవు ప్రేమించు ప్రేమకై అర్థించు — ప్రేమకై ప్రార్థించు<br>ప్రేమైక రూపుడై సాయి తోచు ప్రేమావతారుడై సాయి నిలుచు....! |
| 9. | ఎవ్వనిచే ఈ జగంబుల సృజించు ఎవ్వనియందు సర్వసృష్టియుండు ఎవ్వడు పరమేశ్వరుడు — ఎవరు బ్రహ్మ<br>విష్ణు స్వరూపుండు ఎవరా సర్వ దేవతలు సర్వము ప్రేమైక మూర్తి సాయి నింపెన్....! |
| 10. | దండించు వారల నర్థింతు ప్రేమన్ ప్రేమించు వారను ప్రేమించు ప్రేమన్<br>పాపములు చేసిన క్షమించ నేర్తునే ప్రేమైక మూర్తిని సాయి నేను....! |
| 11. | ప్రేమలోనే పుట్టు, ప్రేమలో జీవించు నీ జీవితమే ప్రేమమయం చేయి<br>ప్రతి మనిషిలో ప్రేమైక సాయినే కనవోయి ప్రతి కంటిలో సాయి దీపమై వెలుగోయి....! |
| 12. | ప్రతి మాటలో సాయి ప్రేమైక స్వామి స్వామినే తలుతువో — సాయని పిలుతువో<br>ప్రేమైక ముఖ్యుండు — ప్రేమావతారుండు ప్రేమలో నిను పెంచె — నా సాయి నీ అన్న<br>నా ప్రేమలో నీకు పనిలేక పోయినా పరితపించె మనసు, నీ పైన ప్రేమతో....! |
| 13. | ప్రేమ సూక్తులు చెప్పి — ప్రేమించమని నొక్కి ప్రేమకై అర్థించి నీ ప్రేమకై నీ ముందు నిల్చిన నీ ప్రేమ సాయి |
| 14. | విశ్వమంతా ప్రేమ — వినుతించు ప్రేమ విశ్వేశ్వరుడి ప్రేమ — నీవు గాంచలేవేమో<br>విశ్వ ప్రేమైక జ్యోతిలో — వెలుగు నొక కిరణమే నీ ప్రేమ పంచు — పది మందికి జ్వలింతు....! |
| 15. | లోకాల ప్రేమ — శాంతిని పెంచు విశ్వశాంతికి నేను వినుతించు చుంటి<br>పాప కర్మల మిము ప్రార్థించుచుంటిని నిన్నీ ప్రేమల నేను ఏకైక మూర్తినై<br>వెలుగొందుచుండిన విశ్వరూపుండ ఆ చిరునవ్వు సిరులలో — ప్రేమ వెన్నెలై విరిజల్ల....! |
| 16. | కమనీయ శాంతిలో ప్రేమైక మూర్తులై అమర స్వరూపులై అఖండ ప్రేమైక అమృత జల్లులై<br>వెల్లి విరియాలని తండ్రి మనసున నే తపించుచుంటి పెద్దలకు పెద్దనై — ప్రేమైక మూర్తినై |

| | |
|---|---|
| | ప్రేమ పదమునకు నీకు ప్రేరణిస్తు పిలుపు నిస్తున్న ఎంత కాదనుకున్నా నీ అన్న సాయి....! |
| 17. | వదలబోకండన్న ఈ సాయి సన్నిధి ఒకసారి వచ్చిన వదలలేని పెన్నిధి<br>ప్రేమాలయంబు జగతి జ్వలించు ప్రేమమయ జ్యోతులై వర్ధిల్లు ప్రేమతో....! |
| 18. | జీవించు ప్రేమల్లో — అర్ధించు ప్రేమతో ఆర్తితో అనిచూడు ప్రేమన్న ఈ సాయన్న పల్కిన<br>ప్రేమకై తపియించు — నీ తరుణోపాయం బివ్వ తలపు తలపున నేను తలుపులే తట్టితి....! |
| 19. | చిరకాల, సమకాల, పదనిసల, పద భంగిమల కనుసైగల, కలల, నలల, ప్రేమలో<br>పిల్ల తెమ్మెరలై నీకు పిలిపిచ్చి, ఆ ప్రేమలో కరిగించు....! |
| 20. | నీ ప్రేమకై తండ్రి హృదయమందు తపియించు సాయి ప్రేమగా తండ్రినై — ప్రేమకు తల్లినై<br>ప్రేమించు చెలికాడ — ప్రేమించు బాంధవుడనై ప్రేమతో అర్ధించితిని భగవత్ స్వరూపుండనై<br>రండయ్య! రండహో! శాంతి ప్రేమల నిత్తు సుశ్రీల సౌభాగ్యమిత్తు తరియించు రమ్మని<br>తలిచెడివాడినే గాని శుద్ధావతారమా? నీది బుద్ధావతారామా....! |
| 21. | చెవిటి మనుషులు కారోకో చెప్పిన విన కారణం బేది? నిలదీసి నిన్నడగ మీ రెవ్వరని అడగ<br>చెప్పించుకొన గాక — చెప్పి పోదునని వస్తి....! |
| 22. | ప్రేమ బంధము తోడ — ప్రేగు బంధము తోడ పిలిచి మరి చెప్తున్న — మీలా పిచ్చి ప్రేలాపనలు కాదు ఇవి ప్రేమైక<br>సాయి ఆలాపనలు ఏ పరిధి దాటినా నా పరిధి వడబోవ ప్రేమమాటలు చెప్ప, పెడచెవి ఏల? |
| 23. | విపరీత బంధాన్ని — కడదాకా లాగితే తుది మాట ఇది మీకు — ప్రేమతో మనిషివై బ్రతుకు....! |
| 24. | ఇది సాయి రాసిన రాత.. స్వామి చెప్పిన గీత.. ప్రేమతోనే పెరుగు, ప్రేమతోనే అరుగు, ప్రేమతోనే పరుగు, ప్రేమ<br>తోనే బ్రతుకు ప్రేమతోనే జన్మ, చలించు ధన్యమౌ ప్రేమ లేని బ్రతుకు ఏపాటి బ్రతుకు వట్టి దండగ నీవు బ్రతుకుట<br>శుద్ధదండగ గదా ప్రేమించు సాయిని ప్రేమించు హాయిని లోకమే ప్రేమమయమని దోచు....! |

(3) (06-12; తొంబైతొమ్మిదవ రోజు)

| | |
|---|---|
| 25. | కోరిక లేక నన్నెవరు కోరగలేరు కోర్కెల కల్పతరువై కొమ్మల లూపినన్<br>ఝల్లున రాలు ననుచు కోరి కోర్కెలెత్తంగ జనుల్ వత్తురు, భక్తుల్ భక్తికైరారు....! |
| 26. | కోరిన కోర్కెల నే మాత్రము నర్థతలున్నన్, తప్పక నిత్తున్ కోరికల కోర్కెలకై కోరి భజించు భజనపరుల్ కోర్కెల్<br>దీరిన వెంట భజనన్ మానగ లేరు భక్తికై వచ్చిన భక్తుల ముక్తిన్ జెర్తు వరుస క్రమంబున్....! |
| 27. | కోర్కెల కల్ప వృక్షమై కాదనక నిచ్చెడి కల్ప ధేనువై కోర్కెలనిన్ తీర్ప కోరన్ ఏ కోరిక లేక<br>కోరి భజింతురపుడు శ్రీకాంతు పదంబులన్....! |
| 28. | కోరిన కోర్కె దీర్ప కోరి, మరి కోరి, తుదిదాక కోరు భక్తుల్ కోటిమంది అధముల్ వారు నరులలో నధమాధముల్...! |
| 29. | కోర్కెన్ దీర్చితి ననుచు కోరికల దీర్చెద ననుచు కోరి భజింతువారు మధ్యముల్ మాధవత్వము నందక లేకున్నన్ |

| | |
|---|---|
| | మానవుడన వచ్చులే సరిదిద్దన్....! |
| 30. | కోర్కెల్ లేకనే కోరి నాపద సన్నిధానమున్ జేరి ధన్యులౌ భక్తుల్ ప్రధముల్ భగవంతు మెచ్చు ఆణి ముత్యములౌ.! |
| 31. | పూర్వకృత సుకృతంబులన్ భువిన్ పుట్టిన నాడే పుణ్యాతి పుణ్య పురుషుండవుట జరుగును గాదే....! |
| 32. | ఆపదల్ వచ్చిన వనంచు — ఆశించు వాడొకడు ధనము కోరి నన్ను దర్శించు వాడొకడు<br>సత్యాన్వేషియై తరలివచ్చు ఒకడు పరతత్వ సాధకుడు పరమాత్మ నన్వేషించ పడివత్తు నొకడు....! |
| 33. | నానా విధ నరులలో ఈ నాల్గు రకముల్ నాకై నాదరిన్ దర్శించ వత్తురు....! |
| 34. | ఊరకరారు మహాత్ములు ఊరికే వచ్చి నుత్త చేతులన్ పోరెవరున్ ఉత్తముడైన నే పోనిత్తునే —<br>ఉత్తమ లోకాలనే జేర్పించగన్....! |
| 35. | ఉత్తమ గతుల్ — ఇత్తరి నెందరు గోరుదురు కోర్కెల్ ఊటలై ఊరికే దీర్చ ననుచు గ్రోలగ వత్తురు, ఔరా!<br>ఊరి వారిసొమ్ము ఊరక దిన్నన్, అది నూరక తిన్నన్, అరుగునే అర్ధ కుడికున్!<br>అది అరిగినన్ గద నేనిచ్చు, వెరసి కోరికల్....! |
| 36. | ఊరక చెప్పినానులే — ఊరికే భుజమ్ముల ఏల తడిమెదవు ఉన్న కోర్కెల్ నీ కెన్ని ఉన్నన్ — ఏ రీతినైనన్<br>నా సన్నిధి కంటూ చేరితే తదుపరి, ఆ తదుపరి గదా వారిని సజ్జనులుగా సత్సంగులుగా తీర్చి దిద్దకపోదునే....! |
| 37. | ఏ రీతి నెపుడు ఏది కోరినన్ నా పదాశ్రితులకు ఏ లోపంబున్ సేయక ఉత్తమ లోకాలన్ చేర్చ సాయినాథుని గను.! |
| 38. | పలు రకముల, పలు గుణముల, పరిపరి విధముల, పలు పలు రకాల, పది పది భాషల పలుకుల<br>విపరీత రీతుల మానవులన్ నొక పరి జేర్చ ఓంకారమున్ పలికింతు తరింప నేర్పగన్....! |
| 39. | పది పది నవతారంబులు ఎత్తిన సృష్టి, స్థితి, లయ కారకుండనై త్రివిధ గుణాను వర్తినయిన<br>పది శక్తుల, పరి భక్తుల, పరి పరి నామంబుల, నెత్తిన పది అవతారంబుల్ గాక వేలకు వేలు ఎనలేని<br>ఎత్తిన నాదు రూపంబుల్ అవసరంబున్ దీర్చిన వెంటనే ఏకమై బ్రహ్మాండంబు పాలించు బ్రాహ్మలకు బ్రహ్మనై<br>ఏకరూపినై, ఓంకారమునన్ ఒప్పారుచున్నది, నేను గాదే....! |
| 40. | విశ్వమంతా ఓంకారమై నినదించు చున్నది ఓర్పున్ వింటే నీవు 'ఓం' అని అంటే చేర్పించునది నిన్ను<br>బ్రహ్మ తావున్ తామసంబును మది 'ఓంకారము' సేయు తరించ సులభ మార్గము వింటే....! |
| 41. | ఓంకారమే బ్రహ్మ బ్రహ్మయే ఓంకారం భువినంత ఓంకారం — ఉదధంత ఓంకారం<br>నింగంతా ఓంకారం — సాకార రూపుడని కన్న ఆకారమే లేదు — విన్న వినిపించుకున్న వినాలని ఉన్న<br>ఓంకారమున నేనున్న — అన్నా! నీ సాయన్న....! |
| 42. | మంత్రము చెప్పమంటినా! మిడి మిడి చూపులేటికి? జపములు సేయమంటివా? జపదాటని వాడవులా<br>నా మాట నీట మునిగే చిల్లి ఓడవులే? నీకును మంత్రము, తంత్రము చెప్పన్....! |
| 43. | చెప్పినవి చాలకన్: మరి చెప్పినా నీతుల్, నాకై తెలికన్, చిన్నన్నా<br>నీ కన్న బహు తెలికౌ మార్గములు చెప్ప నీ కన్నా ముందున్న....! |

| | |
|---|---|
| 44. | 'ఓం' అను ఒక్కక్షరమే ఓర్పున్ చేయరా అన్నా! ఒక్కక్షరమైనను పలకగ నేర్వని నా ముద్దుల తనయా!<br>ఐతివే! మానుస్ వైన గాక మొద్దువు  చెప్పంగ నేర్తునా ఆ చెట్టుకైనన్ 'ఓం' అనుచు గాలికి కొమ్మల్ సవ్వడిం<br>చేసి తరించు సులభముగన్....! |
| 45. | ఓంకార మనమంటే 'ఓరి నాయనా' అని నెత్తిన్ బాదుకొంటు మరి నే చావ గొట్టినట్టు..ఆ వొత్తి పల్కిన నీ కొత్త<br>కూతలకున్ అర్థంబు లింకేమి చెప్పుదు రోతన్ పుట్టే నీ రాతన్ మాన్ప ఏ బ్రహ్మకు తరమౌ....! |
| 46. | "సర్వ మంగళ నామ రూపములకున్ మంగళం" అని పాడిన మీ మనుష్యులకున్ మీ బుద్ధులను దిద్ది<br>సుమతులన్ సేయంగ లేక సర్వ మంగళం, మీ సర్వ మంగళ సహస్ర నాల్కలకున్ నే నిత్తు<br>మరి చెప్పుదు మీ జీవితాల నిక సరిదిద్దన్ ముందుకు రాను ఇదే మంగళం....! |
| 47. | విందులకున్ మున్ముందు వచ్చు చుంటివే బహు పసందంచు పది శాక పాకముల్, ఇంతలు ఇంతలు కలిపి<br>ముద్దలు ముద్దలు మింగగ, నానా రుచుల్ మరిగిన నీ నాల్క 'ఓం'కారమున్ పల్కగ కారమాయనా? |
| 48. | బ్రహ్మన్ చేరు 'ఓంకారంబు' నొక పరిచేయ, నాభి నుండి లాగి నషాళము జేర్చ నవురా బ్రహ్మన్ కలువు<br>ఆ ఆనందం అంబోధిన్ మించు – మించిన కొలదిన్ ఓంకార శృతుల్ పెంచిన కొలదిన్ రుచుల్, నవరుచుల్<br>పచనము సేయకుందువే....! |
| 49. | ఓంకారములో శ్రీంకారము శ్రీ శక్తినై నవమూర్తులనై, నవ నాట్య కళల విధుల్ నర్తించి నవరస శృంగార నవ<br>వేద ఘీంకార హ్రీమ్కారంబుల, ఐమ్కారంబుల ఏకత సంగీత ప్రళయ సంగీత నవరాగముల్ పలికించి ప్రణయ<br>శ్రవణ శృతుల ప్రపంచాల నడిపించు శక్తినై, ముక్తినై నినదిస్తి ఓంకార రూపంబునై....! |
| 50. | చెప్ప వద్దనకనే చెరుకు తీపెరెగెనే! చెద పురుగులనుకొని చెప్పి మరచితిని..ఓంద్ర పెట్టుట మాని –<br>ఓంకారమును చేయు శ్రీంకారము కూడు – శుభకాలమే చూడు నాద బ్రహ్మను కనుము....! |
| 51. | ఓంకార నాదమే – వేదాల సారం బ్రహ్మనువాదం ఈ ఝురిలో, ఈఝురిలో నాదాల, ఓంకార నాదాల,<br>ఓం హరి ఓం శివ ఓం, ఓం ఓం ఓం, అను అనుచు, గళమెత్తి నినదించు ప్రణవమై రవళించు సరళమౌ నీ<br>బ్రతుకు ఓంకారమే....! |
| 52. | శృంగార, సింగార, సాకార, నిరాకార, ఆకారమేకార, సర్వ రూపాల, సర్వ సర్వాంగతుల, సర్వ సత్సంగాల,<br>సర్వ సంకీర్తనల, సర్వ వేద వేదాంగాల, సర్వ కాలాల, సర్వ గళముల, ప్రణవ నాదమై, ఏక గళమై, సుడులై<br>ఝురులై హోరెత్తి, ఓంకారాల, జగమంతా, జగ జగాలంత జనకుండనై.. నంత నా వీనుల కంత వినిపింప<br>వినపొందు గాదంట....! |
| 53. | సురలోక పానం – ఓంకారమే నంట ఆ దేవతల గానం – ఓంకారమే నంట<br>పంచోప వేదోప ఉపనిషత్తుల సారం ఓంకారమే నంట ఋషుల తపస్సుల పలికించునది ఓంకారమే నంట....! |
| 54. | పుట్టగనే ఆ పురిటి పసికందు గళములో కసిగ నేడ్చినగాని – ఓంకారమే నంట<br>యతులలో – సద్మతులలో పలికేది ఓంకారమే నంట నేనంటే నీవు వింటే – నువు వింటే నే నంటే<br>నీ గళములో ఓంకారం నా పదములో పలికేను ఓంకారం....! |

| | |
|---|---|
| 55. | రూపము, ఒక రూపము, ఒక గుణము ఒక్క పరిధి లేక తావొక్కటే అయిన<br>ఓంకార గళములో కోటాను కోట్ల.. గణ గణ రవముల ముక్కోటి దేవతలు<br>ఏకమై ముమ్మూర్తులు ముక్త కంఠమున పలికేది ఈ వొక్క నొక్క ఓంకారంబే....! |
| 56. | పలుకన్న పలుకు పల్కు చిలుకు సుధల పలుకు ఓంకారం చిల్కించు.. చిల్కించు<br>చీల్చు, చిమ్మ చీకటినైన చీల్చగలదీ ఓంకారం....! |
| 57. | ప్రథమ, మధ్యమ, అధమాధమ అందరి భక్తుల గళంబులన్ గమన గతుల మారినన్ పలికేది ఒక్క ఓంకారం....! |

### (4) (07-12; నూరవ రోజు)

| | |
|---|---|
| 58. | సుమ వనమందున్ నానా వర్ణ కుసుమముల్ పుష్పించున్, పరిమళంబు వెదజల్లుచున్<br>తన సహజ గంధంబునన్ పదిమందికి పంచున్....! |
| 59. | పువ్వు పుట్టంగనే పంచున్ పరిమళంబులన్ ఆ సువాసనల్ ఆస్వాదించగన్ ఏ పూవు నేదో చెప్పంగ నేర్తుమే....! |
| 60. | పుడమిన్ నరుడు పుట్టగనే పుట్టిన బుద్ధిన్ నిల్వంగ నేర్వక..నానా భంగిన్, నానా గుణముల్ పుట్టింప నేర్తురు<br>ఏ గుణము నెవరిదో చెప్పంగన్ నేర్వరే ఏ గుణమణియైనన్....! |
| 61. | సాత్విక, రజ, తమోగుణంబులన్, తమ తమ విషయ వాసనల్<br>వెదజల్లగ నల్గురు నానా విధ గుణములన్ వర్ధిల్లుదురు తమ ప్రారబ్దమునన్....! |
| 62. | దాన గుణంబులన్, దాతృత్వమున్, దైవపూజలన్, సదా సాత్వికత్వమున్ గల నరుడు ఆ పరమేశున్ చేరున్ |
| 63. | చేసిన దానముల్ చేసినన్ రొమ్ముల్ విరుచుకొని తానే జగతిన్ తన గుణములను నిల్పితి నటంచు<br>డప్పుల్ కొట్టుచున్.. తప్పులు చేయు రజ గుణు గని, ఖలునిగ కను....! |
| 64. | దిద్దు కొనంగ రాని తప్పులు దిన దినము సరిదిద్దగరాని దుశ్చరితల్ అడుగడుగునన్ అందగరాని ఆలోచనల్<br>రజ గుణ గని కన్నన్ ఓ అడుంగు అట్టడుగు వేయు తమో గుణ మానవులన్ మన్నించ వచ్చునే....! |
| 65. | తమ తమ వైభవంబులన్, తమ బుద్ధుల, తమ తమ ప్రారబ్ధములన్,<br>తమ తమ జీవిత కాలమందున్ అందంగలరే, అందు గన వింతల్ లేదే....! |
| 66. | చేసినది పుణ్యమైనన్ చెప్పెడు ఇసుమంత సాత్విక మతి, సత్ గ్రంథియై సద్గుణ సంపన్ను<br>డనిపించు కొనంగ శ్రీమన్నారాయణున్ జేరు సరగున దుఃఖాంబుధి దాటి భువి తరించ గలరు....! |
| 67. | చేసేది ఇసుమంతైనన్ చెప్పేది నింగిన్ తాకున్ చేసిన పుణ్య మిసుమంతైనన్ నిల్చుకొనంగ లేని నిందా స్తుతుడా |
| 68. | తా జేసిన పుణ్యము దక్కదు పురుషహంకార మణచగ లేని<br>రజగుణ మానవుండు దివికిన్, భువికిన్ చెందక దిక్కుమాలిన బ్రతుకున్ అందున్....! |
| 69. | కాసంతైనన్ తనకు కల్గిన దేదో అవతలి వారికున్ పెట్టనేడ్చెడి వాడు నలుసంత ఉపకారమున్ సేయలేకున్నన్<br>అపకార ప్రవర్తుల్ ప్రజ్వలించు తామస గుణ మానవుండు అసురుండే గాని నరుడా నటరా....! |

| | |
|---|---|
| 70. | పిడికెడు బిక్షం పిలచి వేయగ అడగకనే అంభోనిధి అందెదు పుణ్యం<br>అడగకున్నన్ కల్గిన సంపదల్ నలుగురికిన్ అవసరముల పంచెడు వాడు కాదొకో నొక పంచరత్నమున్....! |
| 71. | పిల్లికి బిచ్చము పెట్టని బ్రతుకొక బ్రతుకా! కాకికి ఎంగిలి మెతుకు నేకాడికి మిగులునో నని<br>కంచం కడిగెడు నీళ్లు కతిగెడి ఏకాకి బ్రతుకు బ్రతుకుటే గాక కాటికి మోసినన్ దహించ కట్టెల ఖర్చే....! |
| 72. | ఇంటి ముంగిట ఆకలి నోర్వగ లేక నోరెత్తి మొరిగెడి కుక్కకున్ ఒక ముద్ద పెట్టంగ లేని లోభుల్,<br>ముడుపుల్ కట్టగ వచ్చెదరు ఆ పెరుమాళ్ళకున్....! |
| 73. | నువు కట్టిన ముద్దర సుద్ది ముడుపుల్, నాకివ్వ కట్టల్, కట్టల్ లక్షల నిత్తునని నీవిచ్చిన ముడుపుల్ అక్షయంబులై<br>మిద్దెలపై మిద్దెలు వేయగ ముద్దలు, ముద్దలు బంగారమున్ ముంగిట నీ ముంగిట కొచ్చి, ఇత్తునని నీ దొంగల<br>వ్యాపారం నీ పగిది నే గాంచగ లేనని యోచన చేసితివేమో....! |
| 74. | తనకున్నది, తాకలిగున్నది ఒప్పుగా ఉప్పుకల్లున్ వేసి మెప్పుగా భక్తిన్, నిచ్చిన దోసెడు గంజైనన్<br>నవసుమధుర భక్తి వాసనల్ చిలక తృప్తిన్ నే నారగింతు భక్తిన్ నీ విత్తువేని....! |
| 75. | నాడు కన్నడున్ తన నాకలి తీర్చుకొనంగ చే జిక్కిన మాంసమున్ దొన్నెల బెట్టి, తా తినక<br>దోసిలి యొగ్గి నాముందుట పెట్టినన్, భక్తిన్ మెచ్చి, మెప్పుగ తిని పరమ కైవల్యమున్ నిచ్చితి....! |
| 76. | భక్తిన్, చిటికెడు భక్తిన్ ఇచ్చెడి ఇసుమంతైనన్ అమృతమై గ్రోలుదు నేనాడున్ సంపన్నులన్, ఆ పన్నులన్<br>తరతమ భేదము లెంచక నొక గాటన్ గట్టి ముక్తిన్ ఇచ్చితి....! |
| 77. | నా కేటికి అంతస్తులు! నీ కుచ్ఛితమైన ఆంతర్యముల్ నా నెత్తిన రుద్ది పోకుడీ! మీ నెత్తిన నెక్కిన కన్నుల్ వత్తెద<br>అహంకారము, అంతస్తుల్ అణగారగ అధమ పాతాళ లోకమునకున్ తొక్కెద....! |
| 78. | అయిష్టముగన్ అష్టకష్టములన్ బడి నాకై నీ విచ్చెడి కనకపు సింహాసనంబుల్ మణిమయ సౌధాగ్రముల్,<br>కాంచన చేలముల్, కట్టంగన్ నేర్తునే, నాకున్ లేకనే? |
| 79. | నేనున్ మెచ్చగన్ నిను చేతు 'కో' అని పిలచి కోట్లకధికారిన్, రత్నపు రాసులన్ కనకాగ్ర శిఖరంబున కల్గన్ లేదే<br>నీ కలలనైన నా సతి  సాక్షాత్ కనక మహాలక్ష్మి పతిని నా కేటికి నీ విచ్చెటి ముద్దర సుద్దర ముడుపుల్....! |
| 80. | నీ నెత్తిన కొట్టంగ నేర్తు, భక్తిన్ నిచ్చిన సతి రుక్మిణి తులసి దళంబునకున్ తూగితిని గాదే!<br>మీ ఇష్టంబుగ ఇచ్చిన మీ భక్తిన్ గన గ్రహింతునే గాని నాకున్ లేకనే? |
| 81. | నిండు పూర్ణ చంద్రుడికైనన్ గ్రహణము పట్టంగ నేర్చునే! అది పొరపాటు గాదు గ్రహపాటున్, పూర్ణ<br>మానవుండవై పురుషోత్తమున్ బోలెడి పూర్ణ పురుషుండవై నాదరిన్ జేరి భాసించగల భాగ్యం ఉన్న జీవినైన<br>నీ పాపపు ఆలోచనల్ చేయ గ్రహపాటు కాదిది నీ పొరపాటే సుమ్మీ....! |
| 82. | నా నెచ్చెలి కాడైన సుదాముడు నాడు నాకున్ నివ్వమని గురుపత్నిన్ ఇచ్చిన పిడికెడు అటుకులకున్<br>పిసినారై నివ్వక దాచినందునే సహృదయునైనన్, సుహృదయుమున నే కనుల్ విప్ప కలంగంటి<br>కలనన్ నాకున్ జెందెడి నా సొమ్మున్ నాకివ్వక ముష్కరుడు పటపట నమిలి తన కటకట వినిపించెన్<br>వినోదంబునన్ పల్కినట్లు కల్పించితి అతని కడతేర్చుటకై....! |

| | |
|---|---|
| 83. | నిద్దుర లేని నిశాచరుడ నా కంటికిన్ నిద్దుర వచ్చునే! కపటియై నాదగు సొమ్మున్<br>నా చెలికాడు దోచినన్ కన్నులు దెరిపింప కపటమునన్ కల కల్పించితిన్....! |
| 84. | కన్నన్ ఏ మానవుడైన నీ సొమ్మున్ అపహరించ కలదందువే కాని నా పగిదిన్ కన్నులు దెరిపింప నేర్తువే....! |
| 85. | కథన్ కథ, కథలో కథ చెప్పిన కథ చెప్పని కథ, చెప్పిం చెప్పని కథ జరుగబోయెడి కథల్, చెప్పినట్లు నే ఎన్నైనన్<br>నీకు నిష్కపటివైన నిలువున చలింతువు, ఆచరించెడి వాడివే....! |
| 86. | ఆలోచనల కలగా మిగిలెన్ నీకు కథలేటికి చెప్పెద చెప్పున్ కొట్టంగ వచ్చునే<br>చెప్పుకిందన్ కుక్కిన వృశ్చికంబు పగిది నొక్కినన్ నీ విషాగ్ని జ్వాలల్ దహించవులే....! |
| 87. | వినన్ నొకింత నొక్కి చెప్పెద ఆకలికిన్ కల్లగ తలచి కల్లలు పల్కిన నేరంబునకే నాడు సుదాముడు ఎన్ని<br>సులక్షణముల్ కల్గిన నేమి లక్ష్మి పతిని నన్నలక్ష్యం చేసి నందునే యాచన చేసి బ్రతికే....! |
| 88. | యోచన సేయుమా, నొకింత కల్లం గాదు, ఈ కథల్ చెప్పంగన్ మారెద వటంచు నా ఆశన్ మార్చగ<br>కాదు, కానే కాదేమో....! |
| 89. | నా దగు సొమ్ము మరల నాకిచ్చిన నాడే నా మూడు పిడికెళ్ల అటుకులన్ అడిగి ఆరగించితి గాదే..అప్యాయతన్<br>కల్గించక సద్గతుల్ కలిమిన్ నిచ్చి లేమిన్ బాపితిన్ చెలికాడైన కారణంబునే చెవిటియై నా మాట వినకున్నన్....! |
| 90. | ఇంగితమున్న నీవే ఇసుమంత ఈ కథన్ విన్పించుకొన గలవేని లోకుల సొమ్ము ఆ లోకులన్ గాక<br>ఆ పరమేశునకున్ గాక నీ తాత గడించిన గంటువలె గొంతుగ దిగమింగనాడు కుచేలున్ పగిది<br>యాచన చేసియైన బ్రతకంగ లేక భంగ పడంగన్ భగవంతుని పిల్చిన నాడు పల్కడు సుమ్మీ....! |
| 91. | నెచ్చెలి కాడంచు సఖ్యత చెప్పితి ఆ నాదున్ ప్రియ శిష్యుండవంచు, ప్రియ వాక్కుల్ దెల్పితి ఈనాడున్ నీకున్<br>చెప్పకున్న గతుల్ నాకుండగ పోవా? నీ పగిది నే ఆలోచించినన్ నే గతి పట్టేదవోనని ఈ గతిన్ తెల్పితి....! |
| 92. | నీ గతికెడు బడుగు బ్రతుకుల సద్గతిన్ చేర్చ, నీ సంగతుల్ గతించినవైన<br>నీ మనోగతిన్ నిలిపితిన్ అన్యుడుగా తల్వకు, నీ ప్రియ భాంధవుండ — నేనా కృష్ణ పరమాత్మన్....! |
| 93. | కనుకన్ కను విప్పు, కలుగున్ కను కను నాకై నిచ్చెడి కాన్కల అయిష్టముగ, అప్పులు చేసింగాని<br>నిచ్చిన నీ మెప్పున్ నే స్వీకరించన్....! |
| 94. | నీ నిండగు మనంబునన్ పిడికెడు బిచ్చము చాలు పిలిచి నిత్తు శ్రీపతి సన్నిధానమున్....! |
| 95. | నీ మనో నవవనమందు నవభక్తుల సుమతల్ పెంచగ వనమాలిక ధరించ నొచ్చు రోజుకై, నవ సుమమాలికల<br>నా గళమునన్ వేతువంచు, సంరక్షించు సద్గుణ నీరముల్ సంప్రోక్షించుచు, బ్రతికించెద నీ సుమన<br>మనోరగరంజితములైన సుమమాలికలకై, నే నప్పటి వరకున్ కాచెద వనమాలినై....! |

(5) (08-12; నూటఒకటవ రోజు)

| | |
|---|---|
| 96. | లోకాలన్ లోకులన్ నానా లోక లోకాల స్వభావమ్ములన్ నానా రకములై<br>నానా పగిదులున్ విజృంభించ ఆ పరమేశుడికైన పాలింపన్ సక్యమా....! |
| 97. | ఒక ఇంటిని, ఆ ఇంటిలోని నలుగురు బంధువులన్ ఒక పగిదిన్ చూడలేవు, నొక గాటన్ గట్టగ లేవు..నీ పాలనన్ సరిపాలు పంచగలేవు పరమేశు పాలనెంచ, పామరుడా నీకేటి పరిపాలన దక్షత నున్నదో చెపుమా...! |
| 98. | లోకలోకాలన్, లోకేశులన్, లోక పరిపాలకులన్, సర్వ ప్రాణులన్, సంరక్షింప సమకట్టిన నా సమర్ధత తలక్రిందుగ తపసు చేయ తల్లడిల్లన్ తరతరాలకైన నీ కొచ్చునే....! |
| 99. | తామస మొక పగిదిని పెట్టి తలపునన్ పెట్టి నీ మది తలుపున్ తట్టి, తరచి అడుగుమా! తరలి నే వత్తునే! |
| 100. | లోకాలకు, ఆ లోకాలకు, లోకాన లోక లోకేశులకున్, ఆ లోక అవలోకంబులకు<br>నవలోకింతు తరల తరాళాక్షుడనై....! |
| 101. | నీ తలపులకున్ సంకుచిత స్వభావపు మరకల్ అంటెనేమో? మరి మరి జూచి చెప్పుమా! పరమేశ్వరుడైన నాదు పాలనలో నరుడా నీ కంటి కంటిన దోషము గాక, నా పాలనా పరిపాలనన్ ఏ రంగులు కాంచితివని అడెదవు "ఆ దేవుడేమి చేసెను" అని....! |
| 102. | నన్నొకకంటన్ జూచెదనని కంటక పడి నీ కంటికిన్ లేని నీరు నా కంటికిన్ అంటింపన్ చూడకు<br>కపటపు మాట లేటికి, నా పరిపాలన దక్షతన్ లోపం నెంచగ....! |
| 103. | నీ కంటికిన్ కామెర్లు కమ్మగ వచ్చెనేమో కాంచుమా!ఆ కామెర్ల రోగికిన్ కనపడదే ప్రపంచమంతన్ పచ్చగన్....! |
| 104. | నీకున్ నానా గుణముల, నానా గణముల, నానా రకముల, నానా దోషంబంటిన<br>నీ కంటిన రోగంబంటన్ కాంచకు పరులనెపుడు పడిదె వెపుడో పాతాళమున్....! |
| 105. | నీనీ గుణముల పగిదిన్ నీ కొచ్చెడి నీ కర్మ ఫలము నీ వనుభవించుచున్<br>పరమేశుడు పాపకర్ముడని పదే పదే నిందల్ వేయుటే: నీ దగు అవగుణము తెల్పునే....! |
| 106. | చేసెడి నాడు చెప్పితివా నీ చేతల్ చేసితి ఫో ననుచున్, కన్నున్ గానక చేసిన పాప ఖర్మలన్, నా కన్ను కప్పగ లెవ్వప్పటికిన్! |
| 107. | సౌఖ్యము కల్గెనేని నీ ప్రతిభ అనుచున్ రొమ్ముల్ విరుచుక తిరిగెడి<br>కొమ్ముల్ లేని బోడి పశువువు గాదే! నీ కర్మకున్ నే నవుదునా కర్తను....! |
| 108. | నా విధిరాతన్ దూరెదవే ఇంకన్ ఏ నాటికైన నీ కర్మల్ కట్టిం కుడపగ మారునా!<br>పట్టిన పిచాచమై పీడింపకుండునా....! |
| 109. | నాడేలన్ దూరెదవు పరమేశున్! పరితప్తుడవై పరమేశుగతి నంట పాలించ కుండెదన సద్గతుల గతుల జేరు దారి చూపనా....! |
| 110. | ఉన్నారులే! మీ మనుషులన్ అక్కడక్కడ సాత్వికతన్ వెలుగొందు మాధవున్ బోలి మనుషుల్<br>జన్మ సుకృత సంస్కారముల్ గల్గిన పుణ్యపురుషుల్ తమ స్వస్వభావములతో సాత్వికత నందిన వారు<br>అందందు అలరింతురు, ఆ నందనందుని పొందున్ అందం గలరే వారు....! |

| | |
|---|---|
| 111. | చంద్రున్ చల్లని వెన్నెల సోనలై జగతిన్ పుణ్య పురుషార్ధముల్ వెలయించ శరత్ చంద్రికలై, నవ నవోన్మేషికలై<br>నా దగు పదముల్ చేరి తనవారిన్ జేర్చగల శ్రద్ధాసాత్విక మతుల్....! |
| 112. | శుద్ధ మూర్తులై అందన్ అందందు అలరించి ఉన్నందునే జగముల్ నింతటి దనుక నిట్టిట్టు నిలిచెను ధర్మంబునన్ |
| 113. | మీ రాజస పురుషులందున్ ఆ సాత్వికమతుల్ వెతికిజూడ బహు అరుదుగా భాసింతురు అన్వేషింపన్!<br>కాకుల గుంపులన్ కోకిలల్ కలసియుండునే! కలసినన్ గళ రవముల్ రవళించ కుండునే....! |
| 114. | దేవతా పూజలన్, శాస్త్రీయ ధర్మంబులన్, కర్మనుష్టానములన్, ధర్మ పరాయణుడై<br>మనుజులకున్ మార్గ దర్శకుడౌను శ్రద్ధన్ సాత్విక పురుషున్ కంటే....! |
| 115. | నాకున్ జగతిన్ అందరూ సమానులే! నా లోకము ఆలోక ఆలోకంబుల నుండైనన్ అవలోకింతు ఆదరంబునన్<br>మీ మనుష్య మందలన్ నొకే పగిది పారిపాలించన్ నే సమదృష్టినై....! |
| 116. | గుఱ్ఱము, గాడిద నొక పగిదిన్ పెంచినన్ ఆ పంచ కళ్యాణి పరుగుల నందెదనా నేనాడైనన్<br>నీ ఖరము ఖరము గాక పరుగులన్ పంచకల్యాణి అవునా....! |
| 117. | ఓంద్రన్ పెట్టినంతగ ఓంకారముల్ సేయగ నేర్చునే! సాత్విక మానవుల్ తమ సద్గుణములన్<br>సరిపడ పంచి ఆ పుణ్యము నెంచి సత్యలోకాల నా సరి సమానుడై నా పాలన కొచ్చినన్ పాలించితి నన్నా....! |
| 118. | ఆపై పరమేశ్వరుడు సమపాలితుడు కాడని పాపపు మాటలాడినన్ చెల్లునే!<br>పంచ కళ్యాణిని నీ నోటికి దడిసి నే నందునా ఖరమని....! |
| 119. | అంటే ఫలభక్ష రహితుడ కాను-ఫలాపేక్షన్ అందని సాత్విక మతుల<br>కాలి గోటికిన్ అందగలేని రాజసగుణ కుమారా....! |
| 120. | హరి హర రూపుడైన — ఆ సాత్విక మతినేడ ఖరహర మతివైన నీవు ఖరుడవు గాదే చెపుమా....! |
| 121. | సద్గుణ సార్వభౌములను వెదజల్లుచు సత్య ధర్మ పాలనల సద్గుణమతులై తా చేయుచు తన వారి నెల్లన్ సత్య<br>లోకంబులకు పయనింప జేయంగ సద్యోజ్యోతుడై ప్రజ్వరిల్లుచున్, సరసిజనాభ పదసరోజములంట నావికులై<br>దీపింతు రెపుడు ఈ ధరణిన్....! |
| 122. | తా చేయకున్నన్, తను, తమవారు తరింతురేమో అని నిత్య శంకితుడు సాత్విక పురుషునకున్ వ్యతిరేక<br>లక్షణములన్, అలక్షణ లక్షితుడై తా చేసెడి పని కన్నన్, డప్పు డమారముల్ తప్పెట తాళముల్ హెచ్చగున్....! |
| 123. | ఈ డంభ ఆడంబర వాగాడంబరములన్ అహంకార పూరిత అజ్ఞానాంధుడై<br>రాజస గుణములన్ ధరణిన్ దహింప జేసిన పుణ్యంబంతన్ గాలికి పోవున్....! |
| 124. | నేడిట్టి డంబాచార మానవుల్ ఇంటింటికిన్ ఇంగిత మింతన్ లేక మింటికి నిచ్చెన లేయ, ఆ పెట్టిన<br>పట్టెడు మెతుకుల్ అహంకార కారంబునన్....! |
| 125. | ఏ నోటికి రుచించు వారెల్లరున్ ఆ కారంబునన్ కోల్పోవ కార, వికార మందెదరు<br>చేసిన ఫలము కంటెన్ చేయకుండుటే న్యాయము....! |

| | |
|---|---|
| 126. | దాతన్ ఏ ఫలదాత్రైనన్ తా చేసిన పనుల్ పరమేశు కంటికైనన్<br>నందగ నీక, గుప్తదాన పరుడై శోభించు పుణ్యం భువిన్ పదింతలై....! |
| 127. | నంద నందార్చిత ఆనంద రూపుని పాదారవిందముల చెంతన్ చేరి<br>భక్తమందార మాలికలై ఆ గోవిందు గళమందు శోభింతురు సాత్విక మతుల్....! |
| 128. | పరిశ్రమించినన్ — ఫలితమున్ దగ్గ వాగాడంబరమునన్ — అడుగున్<br>పరమేశున్ పొందునందగ వేయన్ పది అడుగుల్ జారిపడు పాతాళంబునన్....! |
| 129. | ఈ రాజస రజో గుణోపేతులన్ రాజస మెక్కడైన రాణింతురు గాని<br>ఆ పరమపదమందన్ ఈ నిచ్చెన మెట్లన్ మిథ్యా మిధ్యలన్ నశించున్ గాని సార్థకత నొందునే....! |
| 130. | ధరణిన్ సద్గుణ మంతుడెన్నడున్ చేసినది చెప్పుట చెల్లనెందునన్ చేతన్ చూపి సచేతనులైరి<br>సాత్విక మతుల్, సార్థక నామధేయులై....! |
| 131. | తమోగుణ గణ గుణములెన్నన్ ఎన్నంగ ఇంకేటికి, అన్నిన్ తా మునుగు అవగుణంబులే గదా?<br>తన వారిన్ తలపింపు తలపేమిటి, తామునిగిన వెనకన్....! |
| 132. | లెక్కల్ రాని, ఈ తమో గుణ తనయులన్ ఒక్కటి నొక్కటి నొక్క గుణముందని నొక్కిం చెప్పెదన్<br>నా పక్కన చేర్చుట కది పది జన్మలకైనన్ అక్కర కొచ్చంచు నొక్కి చెప్పెదన్....! |
| 133. | వాడెన్నడున్ మంచి కార్యములు సేయగ లేడని, సేయగ బోనని<br>గుండెలపై చేయింవేసి చెప్పెడి ఆ నిజమొక్కటే నచ్చెన్, నచ్చినందుకే నిచ్చెదనులే నిత్య కైవల్యమున్....! |
| 134. | పులి తోలున్ కప్పిన గార్దభము కంటెన్ నిక్కమిది, నొప్పుకున్న అధమాధమున్నన్<br>రెట్టుకు నూరు రెట్లై నిల దివికిన్ చేర్చు నిచ్చెన మెట్లై మరు జన్మలకైనన్....! |
| 135. | ఆ రాముడు రాజిల్లె, సత్య వాక్పాలనన్.. ఆ హరిశ్చంద్రుడానాడు సత్యంబుకై సర్వసంపదల్<br>విడిచి కాటి కాపరియైనన్, మిగిల్చె నేడు ధరణిన్ సత్య, నిత్య, విశ్వకీర్తి దీపికల్....! |
| 136. | నివురున్ కప్పిన నిప్పైనన్ నిజమున్ నమ్మిన మదిన్ ఆ నుసి రాల్చుట పట్టదే క్షణమైనన్ నిజంబున్<br>నిప్పున్ నుసి రాల అవగుణంబుల కాల్చకుండునా? |

(06)(09-12; నూటరెండవ రోజు)

| | |
|---|---|
| 137. | ఒక పరి జగముల సృష్టింతు ఒక పరి జగముల హరింతు ఒక పరి భక్తుల రక్షింతు ధర్మమునకు హాని కల్గన్....! |
| 138. | సర్వము నేనై నర్తింతు ధర్మము నిలపన్ సకలార్ధ స్వామి రూపుడ సకలము నేనై సదా కాంక్షింతు జగముల క్షేమం...! |
| 139. | నర్తకుని భంగి పెక్కగు మూర్తుల రూపంబులన్ నర్తింతు సర్వ జగముల సంరక్షింపన్<br>ఏ వేళనో, ఏ రూపునో, ఏ తావునో అధర్మము నర్తించన్ నాదగు పాదంబుల తొక్కుదు పాపాత్ములన్....! |
| 140. | ధర్మ సంస్థాపనార్ధ, ధర్మమునిలపన్ ధర్మ సంరక్షకుడనై సదా నర్తింతున్ సంభావించన్..నా దగు లీలల్<br>అరయంగ నీ వెంత మాత్రుండవో, మునులున్, దివిజులున్, దేవతల్ కీర్తించ నేరరు నన్నెవరును....! |
| 141. | ఏ నాడున్ ధర్మము గతుల్ దప్ప గలవో జన్మింతున్ ధర్మసంస్థాపన సేయన్<br>యుగ యుగంబుల నుండి నడిపిన నా యుగధర్మమున్ దర్శించిన్ ధర్మ మరసితివేని....! |
| 142. | ఏ రూపెత్తుదునో, ఏ తావునో, నేనెంతని చెప్పన్ చెప్పకన్, చేతన్ చూపెదన్, ఆనాడు ఏ నాడున్<br>నీ ఆత్మ నిలుచు, నేదో రూపేత్తైనన్, నీవే రూపెత్తినన్, నేనే రూపెత్తినన్, దర్శించు నాలో ధర్మస్వరూపంబు....! |
| 143. | దర్శించ కాంక్ష గలదేని దర్శించుము ఇల వైకుంఠమున నా ద్వారక నైనన్ తిరుమల తిరుపతి నైనన్<br>పరపతిన్ కాదు ఏ రూపెత్తినన్....! |
| 144. | ఆ శ్రీపతిన్ నీ మదిన్ నిల్పితివేని నిజధామంబు జేర్తు ఏ వేళలన్ జన్మలు మారినన్ జనకుడనై నే జనరక్షకుడనై<br>తక్షణము రక్షనిచ్చి, కాంక్షింతు నా దయావీక్షణల్....! |
| 145. | తేటన్ తెనుగున చెప్పితి తెలివిగ నీ తెలివిన్ తెల్పుటకే తేలిక చేసితి ననుచు<br>తేలివింపోకుము నీ అతితెలివి నాకున్ తెలియునే తనయా తరముల నుండి....! |
| 146. | తర తరముల నుండి చెప్పిన సంస్కృత భాష్యమున్ తెలియం వచ్చెనే నీకున్? ఏ పాటి తెలివో<br>తెలియంగ పదిమందికైనన్ తెలివిన చెప్పితివేని తనువున్ తరించదే ఈ పాటి కెపుడో....! |
| 147. | తెలుగున్ అర్ధంబు చెప్పంగ లేని నాటి చవటలకున్ సంస్కృత, దేవభాషల అర్ధం చెప్పగల యోధులౌదురే! పండిత<br>శాల్వల ముసుగుల చాటున్ ముద్దుగ నిద్దర పోయెడి నీ మొద్దు తెలివిన్, అడుగుమా ఏ పాటి అర్ధంబౌనో.! |
| 148. | తనయా! రా రమ్మని పిలిచిన తలలూపినన్ బసవన్న పగిది, నీ కది అర్ధం కాదని అర్ధం చెప్పినన్<br>అనర్ధమని కొడుకా, అని చెప్పితిన్ తిట్టితిన్ తేట తెనుగునన్....! |
| 149. | నా గీతన్ సంగీత మనుచు అక్షర మక్షర అర్ధమైన ఆనందింతువే, ఆస్వాదించన్<br>ఆ లోకమైనన్ ఆపై లోకమైనన్ లోక లోకాధి లోకేశుండ చేరి తరించు అమరుండవై....! |
| 150. | రాయగ నెంచిన నే రాయనా కాలమున్, కలమున్, కాయితమున్ నాకేటికి? నీ నుదుటన్ రాసిన<br>జిగిబిగి రాతల కన్నన్ జగజ్జనములు తరించు ఈ కదళీఫల కవితల్ రాసితి మీ తనువుల్ తరించగన్....! |
| 151. | రాసినది ఈ సాయి నారాయణుండే రాయించి ఈ భవ తారకుండై రాసెడి వారు ఫో తరించెదరు<br>కదళీ ఫల కదన కరదీపికలై....! |

| | |
|---|---|
| 152. | మంచముపై శయనించుటే తెల్సిన ఓ మనిషీ! మంచం పట్టెలన్ కాళ్ళన్ చేసి నులకన్ వేసిన కాదే శయనించ నీకా సౌఖ్యం బొచ్చెన్....! |
| 153. | అరటి పండుపై నీ కరయని జ్ఞాన రీతుల్ అరటి పండొలిచి నోటికి పెట్ట నమలు టొక్కటే నరుడా! నమలిన నాడు అజ్ఞానాంధకారమున్ బాపి అరుణోదయ కాంతులు కనిపింప ఈ సాయినారాయణున్ చేరెదవు సద్గతుల్ నిత్తు! |
| 154. | వాల్మీకి నాడు రాయించిన తాళపత్రముల్ నేటికిన్ చిరు సంగీతమై చీల్చగ లేదే నీదు చీకట్లన్..ఈ కదళీ ఫలంబుపై నే రాసిన రాతల్ రాసిన వారున్ చదివిన వారున్ చిరంజీవులై శాశ్వత కీర్తులై నిల్తురే ఇలన్....! |
| 155. | పండితుల్, పామరుల్ ఇది చదివిన్ విమర్శల్ చేతురే! వినిపింపన్ తగు నర్హత తమ కున్నన్ తా సద్విమర్శల్ చేయ సద్గుణ సంపన్నుడైన నేమి, స్వీకరింతు సహృదయమున్ సద్గతి నిత్తు తా కువిమర్శ చేయకున్నన్....! |

ॐ ॐ ॐ